అంతా రామమయం



అల్కాపూర్ టౌన్‌షిప్‌లో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి తదితరులు

పంజాగుట్ట ప్రతాప్‌నగర్‌లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి

ఎస్సార్టీనగర్‌కు విచ్చేసిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో పార్టీ నేతలు, ఆలయ కమిటీ ప్రతినిధులు

☞ ఇంటింటా శోభించిన దీపావళి

మణికొండ, జనవరి 22: ఎన్నో ఏళ్లుగా హైందవ సమాజం ఎదురు చూస్తున్న ఘట్టం.. బాల రాముడి ప్రాణప్రతిష్టతో పూర్తయ్యింది. దేశ విదేశాల్లోని హిందువుల హృదయాలు రామనామంతో పులకించిపోయాయి. గ్రామ గ్రామాన రామనామ స్మరణ మారుమోగింది. సాయంకాల వేల ప్రతి ఇంటా మరో దీపావళి శోభించింది. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సోమవారం శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటా అయోధ్య బాల రాముడిని స్మరించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఖానాపూర్, నార్సింగి, వట్టినాగులపల్లి, మంచిరేవుల, కోకాపేట గ్రామాలతో పాటు మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్, పుప్పాలగూడ, మణికొండ గ్రామాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్కాపూర్ టౌన్ షిప్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాషాయ జెండాలను చేతపట్టి బైక్ ర్యాలీ నిర్వహించారు.

వందల ఏండ్లకల సాకారమైన వేళ..

శంషాబాద్ రూరల్, జనవరి 22 : వందల ఏండ్ల కల సాకారమయ్యిందని, ఎక్కడ చూసిన శ్రీరాముడిని ప్రజలు కొలుస్తున్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తెలిపారు. నర్కూడ గ్రామంలోని అమ్మపల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన పెద్ద స్క్రీన్‌పై అయోధ్య పూజలను ప్రజలతో కలిసి తిలకించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తన్విరాజు దంపతులు, సహకార సంఘం చైర్మన్ సతీష్, ఆలయ డైరెక్టర్లు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్ని దేవాలయాల్లో పార్టీలకు అతీతంగా పూజలు చేశారు.

శంషాబాద్ మున్సిపాలిటీలో..

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో ఆయా వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ప్రాణప్రతిష్ఠాను వైభవంగా తిలకలించారు. పూజలో మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, గణేష్ గుప్తా, వెంకటేశ్ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఖైరతాబాద్ నియోజకవర్గంలో..

బంజారాహిల్స్, జనవరి 22: అయోధ్యలో రామచంద్రుడి విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని ఖైరతాబాద్ నియోజకవర్గంలో వాడ వాడలా విశేషకార్యక్రమాలు నిర్వహించారు. సీతారాముల పల్లకీ సేవలు, పాడుకల ఊరేగింపు, శ్రీరామపట్టాభిషేకం, అన్నదానం కార్యక్రమాలతో బస్తీలు, కాలనీల్లో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. ఫిలింనగర్ దైవసన్నిధానంలో శ్రీసీతారామస్వామిని అశ్వరథంపై పురవీధుల్లో ఊరేగించారు. ఫిలింనగర్ సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పంజాగుట్ట ప్రతాప్‌నగర్‌లో టీఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షుడు నల్లశివ మాదిగ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వెంకటేశ్వరకాలనీలో కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూబ్లీహిల్స్ రోడ్ నం. 18లోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో పల్లకీ సేవ, విశేష పూజలు నిర్వహించారు. శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వినాయక్‌నగర్‌లో పర్వతాంజనేయస్వామి ఆలయం ఆవరణలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి, మామిడి నర్సింగరావు తదితరులు హాజరయ్యారు.

హిమాయత్‌నగర్‌లో...

హిమాయత్‌నగర్, జనవరి 22: హిమాయత్‌నగర్‌లోని మూడు గుడుల ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రామన్‌గౌడ్, జైస్వాల్, అనీష్ గంగపుత్ర, బింధ్యా జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

సోమాజిగూడ డివిజన్...

సోమాజిగూడ డివిజన్ కుందన్‌బాగ్‌లోని పోచమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ వనం సంగీత యాదవ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ, సతీశ్, సురేశ్, సరిత, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అమీర్‌పేటలో...

అమీర్‌పేట సారథి స్టూడియోలో శ్రీరాముడి పూజా కార్యక్రమాలు జరిగాయి. వేడుకలకు కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ నేషనల్ సెక్రటరీ డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రత్యేక పూజలు చేశారు.

కేశవ్ మెమోరియల్ కళాశాలలో..

అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా నారాయణగూడలోని కేశవ్ మెమోరియల్ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విద్యా సంస్థల కార్యదర్శి డాక్టర్ ఏవీ సుబ్రహ్మణ్యం హాజరై వేడుకలను ప్రారంభించారు. విశ్రాంత చీఫ్ జస్టిస్, విద్యా సంస్థల అధ్యక్షుడు ఎల్.నర్సింహారెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ నర్సింహారావు, జాయింట్ సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, ట్రెజరర్ ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వర్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు భారీగా పాల్గొని వేడుకలను తిలకించారు.

ఫిలింనగర్‌లో..

బంజారాహిల్స్, జనవరి 22: జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ పర్వతాంజనేయస్వామి ఆలయంలో సోమవారం శ్రీ సీతారామలక్ష్మణుల విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. అయోధ్యలోని బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ ముహూర్తంలోనే వినాయక్‌నగర్‌లో విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి రామనామస్మరణలో మునిగిపోయారు. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు సంపంగి రామకృష్ణ, బాబురావు, రామకృష్ణారెడ్డి, సాయిరెడ్డి, పురుషోత్తం, రామాంజనేయస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌భవన్ రోడ్‌లో....

ఖైరతాబాద్, జనవరి 22 : అయోధ్యలో శ్రీ బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనోత్సవం సందర్భంగా సోమవారం సోమాజిగూడ రాజ్‌భవన్ రోడ్‌లో వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కె. ప్రసన్నరామ్మూర్తి శ్రీరాముడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘు కార్తిక్, వికాస్ యాదవ్, రణధీర్, సాయి కిరణ్, సాయిప్రసాద్, అభిలాష్ నాయర్ తదితరులు పాల్గొన్నారు.

వెంగళరావునగర్‌లో..

రాముడి సుగుణాలు అందరికి ఆదర్శప్రాయమని సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎల్లారెడ్డిగూడ వాల్మీకి మహర్షి మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంట కన్నా మహేశ్, స్థానిక ఆలయ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో...

అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కాషాయ జెండాలను యువకులు ర్యాలీలు నిర్వహించారు. జై శ్రీరామ్.. జైజై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. దేవాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద పెద్ద స్క్రీన్లు ఏర్పాటు చేసి అయోధ్య శ్రీ రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారాల ద్వారా తిలకించారు. కాటేదాన్ హనుమాన్, కన్యకా పరమేశ్వరి, హౌసింగ్ బోర్డు కాలనీలోని స్వామి వార్లను ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అత్తాపూర్‌లో..

అయోధ్య శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అత్తాపూర్ డివిజన్ పరిధిలో సోమవారం వేడుకలు ఘనంగా జరిగాయి. హైదర్‌గూడ, అత్తాపూర్, పాండురంగానగర్, శివానగర్, చైతన్య విల్లాస్ తదితర ప్రాంతాల్లోని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బండ్లగూడలో..

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం శ్రీరామ నామమాలతో మారుమోగాయి. అయోధ్యలో శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠ నేపథ్యంలో బండ్లగూడ, రాజేంద్రనగర్, ఉప్పర్‌పల్లి, బుద్వేల్, శివరాంపల్లి, కిస్మత్‌పూర్, హిమాయత్‌సాగర్, హైదర్షాకోట్, పిరం చెరువు తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వర్ణభారత్ ట్రస్టు ఆధ్వర్యంలో..

శంషాబాద్ రూరల్, జనవరి 22 : ముచ్చింతల్ గ్రామ పరిధిలోని స్వర్ణభారత్ ట్రస్టులో అయోధ్య రామాలయంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్లు దత్తాత్రేయ, హరిబాబుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

రాముడి పూజలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, జనవరి 22: అయోధ్య రామాలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్సార్టీనగర్ నల్లపోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజకు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హాజరయ్యారు. నిర్వాహకులు మాగంటిని శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, విజయకుమార్, బొట్టుశివ, ధర్మ, రమేశ్, బాబూరావు, శ్రీకాంత్‌రెడ్డి, యూసుఫ్, శ్రీధర్, సంగమేశ్, అశోక్ తదితరులున్నారు.

సైట్-1 కాలనీలో..

సైట్-1 కాలనీ రామాలయంలో జరిగిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ చైర్మన్ సత్తాజీ, ఉపాధ్యక్షుడు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, కోశాధికారి సాయినాథ్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. బంజారానగర్ భక్త హనుమాన్ ఆలయంలో కూడా బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా బంజారానగర్‌తో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ జి.చక్రపాణి, ముత్యాలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయంలో ..

అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా విద్యుత్ కార్యాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. గగన్‌పహాడ్ ఈఆర్‌వో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి నాగమని, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు రవీందర్, వెంకటకృష్ణ, సిబ్బంది పద్మనాభం, రవిప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్ కాలనీలోని శ్రీ విజయశంకర దేశిక వేదపాఠశాలలో సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న వేదపండితులు

చెట్లు నరికిన వారిపై కేసు

బంజారాహిల్స్, జనవరి 22: అనుమతి లేకుండా చెట్లను కొట్టేసిన వ్యక్తులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 10లోని ఐఏఎస్ క్వార్టర్స్‌లోకి ఈ నెల 20న జహీరానగర్ బస్తీకి చెందిన కొంతమంది ప్రవేశించి బ్లాక్ నం. 4లో ఉన్న కొన్ని చెట్లను మిషిన్ సాయంతో నరికేశారు. అనుమతి లేకుండా క్వార్టర్స్‌లోకి ప్రవేశించడంతో పాటు చెట్లను నరికేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ క్వార్టర్స్ వ్యవహారాలు చూసే ఆర్ అండ్ బీ ఏఈ జె.కిషన్ సోమవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఐపీసీ 447, 427తో పాటు వాల్టా చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సెల్‌ఫోన్‌తో ఉడాయించిన..

ఓలా బైక్ డ్రైవర్‌పై కేసు

బంజారాహిల్స్, జనవరి 22: కస్టమర్‌కు చెందిన సెల్‌ఫోన్‌తో ఉడాయించిన ఓలా బైక్ డ్రైవర్‌పై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ముంబైకి చెందిన షకీల్ అహ్మద్ ఇంటీరియర్ వర్క్ చేసేందుకు బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని భారతీ సిమెంట్స్ కార్యాలయానికి వచ్చాడు. శనివారం సాయంత్రం ఇంటీరియర్ పనులకు అవసరమయ్యే సామగ్రి కోసం గోషామహల్ వెళ్లిన షకీల్ అహ్మద్ ఐదు కేజీల ఫెవికాల్‌తో పాటు మరికొన్ని సామాన్లు తీసుకుని ఓలా బైక్‌ను బుక్ చేసుకుని బంజారాహిల్స్‌కు వచ్చాడు. బంజారాహిల్స్‌కు వచ్చిన తర్వాత ఓలా బైక్ డ్రైవర్‌కు డబ్బులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో చేతిలోని మొబైల్ ఫోన్‌ను ఫెవికాల్ డబ్బాపై ఉంచాడు. షకీల్ కళ్లుగప్పిన బైక్ డ్రైవర్ సెల్‌ఫోన్‌ను తీసుకుని ఉడాయించాడు. బాధితుడు సోమవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పీఎస్ ఎదుట ఆందోళన..

వెంగళరావునగర్, జనవరి 22: రోడ్డుపై నిర్వహించే ప్రదర్శనలో డీజేకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో నిర్వాహకులు, స్థానికులు మధురానగర్ పోలీస్ స్టేషన్ ఎదుట సోమవారం ఆందోళనకు దిగారు. స్వాధీనం చేసుకున్న డీజేను తిరిగి ఇవ్వాలంటూ పట్టుబట్టి ఆందోళన చేపట్టడంతో పోలీసు ఉన్నతాధికారులు ఠాణాకు చేరుకున్నారు. డీజేను తిరిగి అప్పగించి ఆందోళనకారులకు సర్దిచెప్పి పోలీసులు శాంతింపజేశారు.

నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు విజ్ఞప్తి చేస్తున్న కాలనీ వాసులు

బండ్లగూడ, జనవరి 22: మంచినీటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ జలమండలి అధికారులను అదేశించారు. సోమవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్ కాలనీలో తాగునీటి పైపు లైన్ల నిర్మాణం లేకపోవడంతో మంచినీటి ఇబ్బందులు వస్తున్నాయంటూ ఆ కాలనీ వాసులు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందించి.. అన్ని బస్తీల్లో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలంటూ ఫోన్‌ద్వారా అధికారులను ఆదేశించారు. ఇందుకు కాలనీ వాసులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మతం పేరుతో బీజేపీ రాజకీయ డ్రామా..

హిమాయత్‌నగర్, జనవరి 22: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయ డ్రామా ఆడుతోందని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆరోపించారు. అయోధ్యలో బాలరామ ప్రాణ పతిష్ఠ విగ్రహాన్ని ప్రధాన మంత్రి హోదాలో ఉన్న నరేంద్ర మోదీ ప్రారంభించడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిరసన తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్‌కుమార్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వి.ఎల్.రాజు, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నక్కా దేవేందర్, నాయకులు ఇటికాల గణేశ్, రవి, రాజలింగం, యాదగిరి, ప్రవీణ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయి విద్యను అందించాలి

సదస్సును ప్రారంభించిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

మణికొండ, జనవరి 22: ప్రపంచం ఆధునికంగా రూపుదిద్దుకుంటున్నదని, ఇది దృష్టిలో పెట్టుకొని అదే స్థాయిలో విద్యను అందించినప్పుడే విద్యార్థులు రాణిస్తారని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. హైదరాబాద్ నగర శివారు గౌలిదొడ్డిలోని అన్వయ కన్వెన్షన్‌లో సోమవారం ఐసీఎస్ఈ పాఠశాల 66వ వార్షిక సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులుగా ఉండాలని, అప్పుడే నవీకరణ విద్యను విద్యార్థులకు అందించడం సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో పాలిటిన్ అర్చిబిషప్ కార్డినియల్ ఆంటోని, సీఐఎస్ఈసీ చైర్మన్ డాక్టర్ జి.ఇమాన్యూల్, ఏఎస్ఐఎస్సీ అధ్యక్షులు ఎస్.వేతనాయగం, ఉపాధ్యక్షులు జేమ్స్, కార్యదర్శి జోసఫ్, రీజినల్ సెక్రటరీ ఎ.సుందరితో పాటు కార్యవర్గ సభ్యులు, దేశవ్యాప్తంగా ఉన్న ఐసీఎస్ఈ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

అర్జున్‌గౌడ్‌కు సన్మానం

బండ్లగూడ,జనవరి 22: అయోధ్యలో శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా 1992లో జరిగిన కరసేవలో పాల్గొన్న అర్జున్ గౌడ్‌ను శ్రీ సరస్వతీ శిశు మందిరం విద్యాభారతి సభ్యులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాభారతి కాశీపతి, మల్లయ్య, సూర్యనారయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

శంషాబాద్ రూరల్, జనవరి 22 : శంషాబాద్ మండలంలోని పెద్దషాపూర్ విద్యుత్ శాఖ కార్యాలయం పరిధిలోని శంకరాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సురేశ్ రెడ్డి తెలిపారు. శంకరాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని శంకరాపూర్, ఐఎంటీ కళాశాల, తొండుపల్లి రైల్వేట్రాక్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంట్ సరఫరాను నిలిపివేస్తామని తెలిపారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

పెండింగ్ పనులపై అధికారులతో సమావేశం..

యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ కార్యాలయంలో అధికారులతో సమావేశమైన కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్, జనవరి 22: రహ్మత్‌నగర్ డివిజన్‌లో పెండింగ్ పనులపై కార్పొరేటర్ సీఎన్ రెడ్డి సోమవారం యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ఇందిరానగర్, వినాయక్‌నగర్‌లో రోడ్లు, మెట్ల దారుల అభివృద్ధి పనులపై డీసీ సేవా ఎస్లావత్‌తో చర్చించారు. పెండింగ్ పనులను పూర్తి చేయాలని, అభివృద్ధి పనుల ప్రతిపాదనలు పరిశీలించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఈఈ రాజ్‌కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాణి, డిప్యూటీ ఈఈ రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు రాకుండా..

చర్యలు తీసుకుంటాం: మేనేజర్ శ్రీనివాస్

బండ్లగూడ, జనవరి 22: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని జలమండలి మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బండ్లగూడ జగీర్ మున్సిపల్ కార్పొరేషన్ జలమండలి మేనేజర్‌గా శ్రీనివాస్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు స్థానిక నాయకులు మహ్మద్ అమీన్ అయనను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రహీమ్, హుస్సేన్, మహ్మద్‌పాషా, అఖిల్, రుబాని తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజ నిర్మాణానికి పాటుపడాలి

ఖైరతాబాద్, జనవరి 22 : ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ.. మెరుగైన సమాజ నిర్మాణానికి పార్టీలు పాటుపడాలని ప్రముఖ రచయిత డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ అన్నారు. మన రామరాజ్యం పార్టీ ఆవిర్భావ కార్యక్రమం సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన బ్రోచర్లను వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంకేఎన్ దానేశ్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కేబీ శ్రీధర్‌తో కలిసి ఆవిష్కరించారు. డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ.. అయోధ్యలోని శ్రీ రామమందిరంలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠాపన రోజున మన రామరాజ్యం పార్టీని స్థాపించడం హర్షణీయమన్నారు. ఈ సమావేశంలో నారాయణ రావు, దేవేందర్, నరసింహరావు, శ్రీదేవి, వెంకటస్వామి, శ్రీనివాస్, మధుసూదన్, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

చురుకుగా రోడ్లకు ప్యాచ్‌వర్క్ పనులు..

జూబ్లీహిల్స్, జనవరి 22: దెబ్బతిన్న రహదారులకు జీహెచ్ఎంసీ అధికారులు చురుకుగా మరమ్మతు పనులు చేపడుతున్నారు. గుంతల రోడ్లతో ప్రజలు.. వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా రోడ్లకు ప్యాచ్‌వర్క్ పనులు చేపడుతున్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో వర్షాలతో, వాటర్, సివరేజి లైన్ల మరమ్మతు పనులతో దెబ్బతిన్న రోడ్లకు బీటీ, సీసీ ప్యాచ్‌వర్క్ పనులు చేపడుతున్నారు. సోమవారం యూసుఫ్‌గూడ డివిజన్ కమలాపురి కాలనీ, శ్రీకృష్ణానగర్ ఎఫ్ బ్లాక్‌లలో న్యాక్ ఏఈ వెంకటేశ్ సిబ్బందితో కలిసి రోడ్లకు ప్యాచ్‌వర్క్ పనులు చేపట్టారు. దెబ్బతిన్న రహదారుల మరమ్మతు పనులు చేపడుతున్నామని ఈఈ రాజ్‌కుమార్ తెలిపారు.

బాస్కెట్‌బాల్‌లో సత్తా చాటిన విద్యార్థులు..

బెస్ట్ ప్లేయర్ అవార్డు అందుకున్న దివ్య, బహుమతులు గెల్చుకున్న విద్యార్థులు

జూబ్లీహిల్స్, జనవరి 22: రాష్ట్రస్థాయిలో జరిగిన బాస్కెట్‌బాల్ పోటీల్లో యూసుఫ్‌గూడలోని ఎంజీఎం స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. మాదాపూర్‌లోని హైటెక్ సిటీలో నిర్వహించిన ఈ పోటీల్లో బాలికల విభాగంలో దివ్య ప్రథమ బహుమతితో పాటు బెస్ట్ ప్లేయర్ అవార్డు సొంతం చేసుకుంది. బాలుర విభాగంలో ఫస్ట్ గ్రేడ్ నుంచి 8 గ్రేడ్‌ల వరకు విజయం సాధించారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.ఎం. నాయుడు, ఇన్‌చార్జి సబిత విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్పోర్ట్స్ కోచ్‌లు నవీన్, ఇమ్రోజ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం...

అయోధ్యలో బలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ శుభ ఘడియల కార్యక్రమం దిగ్విజయంగా జరిపిన సందర్భంగా వీఆర్‌ఫర్ సహాయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మణికొండ పైపులైన్ రోడ్‌లోని లేబర్ అడ్డాలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నిర్మల్ చంద్ గోలేచ, దిలీప్ కక్కడ్, అందె లక్ష్మణ్‌రావు, తబ్రెజ్